క్లుప్తంగా

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న వంశీకృష్ణ

చీపురుపల్లి: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని పెదబాబు యువసేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తనయుడు వంశీకృష్ణ శనివారం ప్రారంభించారు. స్థానిక జీ.వి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వారం రోజుల పాటు ఈ పోటీలు నిర్వహించనున్నారు. వంశీ మాట్లాడుతూ యువతలో చక్కని సత్సంబంధాలు ఏర్పరచడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమన్నారు. జిల్లా టెలికాం బోర్డు సభ్యుడు ఇప్పిలి తిరుమల, రెడ్డి జగదీష్, డబ్బాడ జగదీష్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల పరిశీలన



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ పద్మజ, తదితరులు

కొత్తవలస: హౌసింగ్‌డేలో భాగంగా మండలంలోని బలిఘట్టాం గ్రామసమీపంలోని జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీఓ వై.పద్మజ శనివా రం పరిశీలించారు. ఈలేఅవుట్‌లో నిమ్మలపాలెం, తుమ్మికాపల్లి, కాటకాపల్లి గ్రామాలకు చెందిన వారికి ఇళ్ల పట్టాలను ప్రభుత్వం అందజేసింది. నిర్మాణాల పరిశీలన అనంతరం లబ్ధిదారులతో ఎంపీడీఓ సమావేశమయ్యారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణాల దశల ఆధారంగా బిల్లులు చెల్లించామని, పెండింగ్‌లు లేవని చెప్పారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ కల్పించాలి



ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు, ప్రయాణికులు

కొత్తవలస: స్థానిక రైల్వేస్టేషన్‌లో సమత, కొర్బా, గుంటూరు–రాయగడ తదితర ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ కల్పించాలని కోరుతూ నియోజకవర్గ సీపీఐ కన్వీనర్ డేగల అప్పలరాజు ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు రైల్వేస్టేషన్‌లో శనివారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు, పలువురు ప్రయాణికులు మాట్లాడుతూ ఇక్కడి రైల్వేస్టేషన్ నుంచి నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాజమండ్రి, రాయగడ వంటి ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారని, ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అనంతరం రైల్వేస్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

10 నుంచి అల్బెండజోల్ మాత్రల పంపిణీ



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, తదితరులు

వేపాడ: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 10వ తేదీ నుంచి పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారులు తెలిపారు. ఈకార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సత్యవంతుడు శనివారం ఆవిష్క రించారు. ఏడాది నుంచి 19 ఏళ్ల లోపు ఉన్నవారందరితో అల్బెండజోల్ మాత్రలు మింగించాలని వైద్యసిబ్బందికి వైద్యాధికారులు సూచించారు. అంతా సమష్టిగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కోరారు.

పేదల సంక్షేమమే ధ్యేయం



మహిళకు పథకాలను వివరిస్తున్న ఎస్.వి.రమణరాజు, తదితరులు

మెరకముడిదాం: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు అన్నారు. రామాయవలస పంచాయతీ మధుర గ్రామం పాండ్రంకిపేటలో శనివారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనన్ని పథకాలను మన రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు గిడిజాల సింహాచలం, గౌరినాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ సంతోషం



కొత్తవలస: మహిళకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి

కొత్తవలస: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చింతలపాలెం గ్రామంలో శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వ హించారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడుబాబు, స్థానిక, మండల ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసు కున్నారు. గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను కొన్ని అక్కడికక్కడే పరిష్కరించ గా..మరికొన్నింటిని నమోదు చేసుకుని త్వరలో పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. గ్రామంలో ఇంటింట కుళాయిల ఏర్పాటుకు జలజీవన్ మిషన్ పథకం నుంచి నిధులు రూ.1.20 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పనులను త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. అలాగే గ్రామంలో పేదల ఇళ్ల పట్టాల అంశంపై న్యాయస్థానంలో వాజ్యం ఉందని, కోర్టు తీర్పు వచ్చిన వెంటనే 146 మందికి పట్టాలు అందజేస్తామని, ఇంకా అర్హత ఉన్న వారిని గుర్తించి వారికి కూడా పట్టాలు అందజేస్తామన్నారు. ఎంపీపీ ఎన్.గోపెమ్మ, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతల వెంకటరమణ, పంచాయతీరాజ్ జోనల్ ఇన్‌చార్జి మెరపల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లా భీష్మ, మేలాస్త్రి అప్పారావు, ఎంపీటీసీ ఐ.నాగమణి, ఐ.అనిల్‌కుమార్, ఐ.శ్రీనివాసరావు, జి.అప్పలరాజు,జి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

దత్తిరాజేరు: రాష్ట్రంలో అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నా రు. పి.లింగాలవలస, జగన్నాథపురం, నీలకంఠరాజపురం గ్రామాల్లో శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించి, సమస్యలపై ఆరా తీశారు. సీసీ కాలువలు, రోడ్లు నిర్మించాలని, ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయాలని లింగాలవలస గ్రామస్తులు సర్పంచ్ కొత్తల మంగ మ్మతో కలిసి ఎమ్మెల్యేను కోరారు. త్వరలో వాటర్ ట్యాంక్ నిర్మించి కుళాయిలు ఏర్పాటు చేస్తామని, మిగతా సమస్యలను మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చా రు. అలాగే గ్రామానికి వైద్యసిబ్బంది సరిగా రావడం లేదని మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సిబ్బందిని పిలిచి సక్రమంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. నీలకంఠరాజపురంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరగా.. వెంటనే విద్యుత్ శాఖ డీఈతో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి సమస్య వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొత్తల తాడు, ఏఎంసీ చైర్మన్ ముత్యాలనాయడు, ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, రామచంద్రాపురం సర్పంచ్, ఎంపీటీసీ బేత శ్రీదేవి,బాలి జయమ్మ, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ గురుమూర్తి, ఇంజినీరింగ్ అధికారి టి.రమ పాల్గొన్నారు.

సచివాలయ మహిళా పోలీసుల వినతి

జాబ్‌చార్ట్ కేటాయించాలని కోరుతూ దత్తిరాజేరు మండలంలోని 17 గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న మహిళా పోలీసులు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్యను నీలకంఠరాజపురంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు.



దత్తిరాజేరు: పి.లింగాలవలసలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

క్రీడలను ప్రోత్సహించేందుకే 'ఆడుదాం ఆంధ్ర'



చీపురుపల్లి: వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశమైన ఎంపీడీఓ రామకృష్ణరాజు



వేపాడ: పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సత్యవంతుడు

చీపురుపల్లి: గ్రామీణ ప్రాంత యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో ఆటల పోటీలను నిర్వహిస్తోందని, ఈ పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు కోరారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మండల అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్టోబర్ 2 నుంచి 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. గ్రామ సచివాలయం, మండలం, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామ సచివాలయ స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు మండలం అక్కడి నుంచి నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల వరకు వెళ్లే అవకాశం ఉందన్నారు. కాంపిటేటివ్ విభాగంలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాడ్మింటన్ క్రీడలు ఉంటాయని, నాన్ కాంపిటేటివ్ విభాగంలో యోగా, టెన్నికాయిట్, మారథాన్, ప్రసిద్ధి కలిగిన ఇతర సాంప్రదాయ క్రీడలు ఉంటాయన్నారు. పోటీలకు 17 ఏళ్లు నిండిన వారు మాత్రమే అర్హులన్నారు. గ్రామాల్లోని యువత అంతా పోటీల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల పరిషత్ ఏఓ ప్రవీణ్, ఈఓపీఆర్డీ అన్నపూర్ణాదేవి, ఎంఈఓ ఎం.బూసినాయుడు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

వేపాడ: స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించనున్న 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఎంఈఓ–2 బాలభాస్కరరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఈ పోటీల్లో 17 ఏళ్లు దాటిన యువత అంతా పాల్గొనేలా చూడాలని, ఎవరు ఏయే క్రీడల్లో పాల్గొంటారనే వివరాలను ఆశక్తి సచివాలయాల్లో నమోదు చేయాలని సూచించారు. జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, ఎంపీడీఓ కూర్మానాథ్ పట్నాయక్, జేసీఎస్ కన్వీనర్ శ్రీను, ఏపీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వెంటనే ఇళ్ల స్థలాలు అప్పగించండి



ముకుందపురంలో ఇళ్ల స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ పట్నాయక్, తదితరులు

వేపాడ: మండలంలోని ముకుందపురంలో ప్రభుత్వం ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన వారికి వెంటనే వారికి కేటాయించిన స్థలాలను అప్పగించి నిర్మాణాలు ప్రాంభించే లా చూడాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఎంపీడీఓ బి.ఎస్.కూర్మనాథ్ పట్నాయక్ సూచించారు. ముకుందపురంలో గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో శనివారం హౌసింగ్‌డే కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన స్థలంతో పాటు పలువురు తమ సొంత స్థలాల్లో చేపడుతున్న గృహనిర్మాణాలను ఎంపీడీఓ పరిశీలించారు. నిర్మాణాలకు ఉచితంగా ఇసుక, రాయితీపై సిమెంట్ అందించడంతో పాటు బిల్లులను సకాలంలో చెల్లిస్తామని, ఇంకా ఇళ్ల నిర్మాణాలు మొదలుపెట్టని వారు తక్షణం పనులను ప్రారంభించాలని కోరారు. హౌసింగ్ ఏఈ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులాహ్వానం

వేపాడ: మండలంలో ఆకులసీతంపేట, కుమ్మపల్లిలో ఖాళీగా ఉన్న రెండు వలంటీర్ పోస్టుల భర్తీకి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ బి.సత్యకూర్మనాథ్ పట్నాయక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆకులసీతంపేటలో పురుషుడు (బీసీ–డి) కుమ్మపల్లిలో మహిళ(ఎస్సీ)కు కేటాయించామని పేర్కొన్నారు. పదోతరగతి ఉత్తీర్ణులై 35 ఏళ్ల లోపు వయస్సు ఉన్న వారు ఈనెల 8వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 9న దరఖాస్తుల పరిశీలన, 10 ఇంటర్వ్యూలు నిర్వహించి, అదేరోజు నియామక పత్రాలు అందజేస్తామని తెలిపారు.

సంక్షిప్తంగా...

సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ



పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: మండలంలోని జగన్నాథపురంలో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణపోషణ కిట్లను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య శనివారం పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ అపర్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే మేలు

గజపతినగరం: పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయమే అన్ని విధాలా మేలని వ్యవసాయశాఖ రీజనల్ కో–ఆర్డినేటర్లు ప్రకాష్, హేమసుందరరావు అన్నా రు. కాలంరాజుపేటలో వరినాట్లు పూర్తయిన పొలాలను శనివారం సందర్శించారు. పొలాల గట్లపై కూరగాయల పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. రసాయన ఎరువులు, పురుగు మందులను అతిగా వినియోగించకుండా జీవామృతం,కషాయాలను వినియోగించాలని సూచించారు. కాలంరాజుపేట సర్పంచ్ గేదెల ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పాండ్రంకి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

నేడు అయ్యప్ప భక్తుల సమావేశం

చీపురుపల్లి: పట్టణంలో నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేవాలయ ఆవరణలో అయ్యప్పభక్తుల సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు గురుస్వాములు రాజేశ్వరరావు, క్లాసిక్ రమణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నవంబర్ 24, 25, 26 తేదీల్లో విశాఖ ఏయూ గ్రౌండ్‌లో నిర్వహించనున్న అయ్యప్ప మహాసంగమం కార్యక్రమానికి సమాయత్తం కావడమే ప్రధాన అజెండాగా సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గురుస్వామి ఆదిమోహన్‌రెడ్డి పాల్గొంటారని నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని అయ్యప్ప భక్తులు హాజరు కావాలని కోరారు.

దేశ సాంస్కృతిక వైభవం తెలుసుకోవాలి

చీపురుపల్లి: విద్యార్థులు భారతదేశ సాంస్కృతిక వైభవం తెలుసుకోవాలని ఆర్‌ఎస్‌ఎస్ బౌద్ధిక్ ప్ర ముఖ్ తిరుపతిరావు చెప్పారు. పట్టణంలోని గాయత్రీ జూనియర్ కళాశాలలో 'భారత సాంస్కృతిక వైభవం' అనే అంశంపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. తిరుపతిరావు మాట్లాడుతూ మనదేశ సంస్కృతీ, సాంప్రదాయలు ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. కళాశాల కరెస్పాండెంట్ దాసరి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లలను గుర్తించండి

గజపతినగరం: బడిబయట పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించేందుకు అంతా కృషి చేయాలని ఎంపీడీఓ కిశోర్ కుమార్, ఎంఈఓ విమలమ్మ కోరారు. ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో శనివారం సమావేశం నిర్వహించారు. బడిబయట పిల్లల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని చెప్పారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని పాఠశాల ల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పిల్లలందరికీ ఈనెల 10వతేదీ నుంచి నులిపురుగుల నివారణ మాత్రలను అందజేయాలని సూచించారు.

క్షయపై అవగాహన

శృంగవరపుకోట: క్షయ(టీబీ)వ్యాధి బారిన పడి దేశంలో ఏటా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఎస్.కోట పంచాయతీ ఉపసర్పంచ్ మోపాడ కుమార్ అన్నారు. శనివారం స్థానిక గౌరీ కల్యాణ మండపంలో గ్రామసభ నిర్వహించి, క్షయవాధిపై అవగాహన కల్పించారు. ఎంఎల్‌హెచ్‌పీ కల్యాణి మాట్లాడుతూ టీబీవ్యాధిగ్రస్తుల్లో దగ్గు,జ్వరం, చాతీ నొప్పి, చెమటలు,ఆకలి మందగించడం, బరువు తగ్గటం వంటి లక్షణాలు ఉంటాయని, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలు, వృద్ధులకు ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ అన్నారు. వార్డు సభ్యులు, ఎర్నమ్మ,భారతి, అర్జున్,శేఖర్, పంచాయతీ ఈఓ కన్నబాబు, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

వేపాడ: పాటూరు ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ–2 బాలభాస్కరరావు శనివారం సందర్శించారు. పాఠశాల ఆవరణలో పెరటితోటను పరిశీలించి, ఉపాధ్యాయులను అభినందించారు. అంతకుముందు విద్యార్థుల వర్కుబుక్స్, మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు.

ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

చీపురుపల్లి: జిల్లాలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ కోరారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ చేపడుతున్న జిల్లా వ్యాప్త సైకిల్ యాత్ర శనివారం చీపురుపల్లి చేరుకుంది.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహనరావు, గర్ల్స్ కో–కన్వీనర్ ఎస్.లావణ్య, జిల్లా కమిటీ సభ్యులు వెంకీ, వంశీ పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల సమస్య పరిష్కరించాలని ఆందోళన

కొత్తవలస: చింతలపాలెంలో ఇళ్ల పట్టాల సమస్య పరిష్కరించాలని కోరుతూ ఆదే గ్రామానికి చెందిన కె.కనకరాజు శనివారం గ్రామంలోని వాటర్‌ట్యాంక్ ఎక్కి ఆందోళన చేశారు.గ్రామంలో సర్వే నంబర్ 440 – 12లో సుమారు 54 సెంట్ల గ్రామకంఠం భూమి గ్రామంలోని రెండు వర్గాల దళితుల మధ్య వివాదంలో ఉంది. ఇరువర్గాలూ ఆ భూములోకి ప్రవేశించరాదని రెవెన్యూ అధికారులు 145 సెక్షన్ విధించారు. అయితే సదరు భూమి ప్రభుత్వానిదని, దళితుల్లో అర్హులకు ఇందులో పట్టాలు అందజేయాలని గతంలో కనకరాజు నిరాహారదీక్ష చేశారు. సమస్యను పరిష్కరిస్తామని అప్ప ట్లో అధికారులు హామీ ఇవ్వటంతో దీక్ష విరమించారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో వాటర్‌ట్యాంక్ ఎక్కి ఆందోళనకు దిగారు. దీంతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు మేలాస్త్రి అప్పారావు, పల్లా భీష్మ ,సీఐ చంద్రశేఖర్, ఇన్‌చార్జి తహసీల్దార్ టి.రమేష్ వెళ్లి కనకరాజుకు నచ్చజెప్పి వాటర్ ట్యాంక్‌పై నుంచి కిందకు దింపారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

అన్నిరంగాల్లో ముందంజ



సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య

- సచివాలయ భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య

బొండపల్లి: సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ సేవల్లో దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని, ఈ ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని ముద్దూరులో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు పూర్తిస్థాయిలో అందించాలనే లక్ష్యంతో సచివాలయ వ్యవస్థకు సీఎం జగన్ శ్రీకారం చుట్టారని చెప్పారు. కరోనా కాలంలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు అందించిన సేవలను గుర్తు చేశారు. ప్రతి నెలా ఒకటో తేది ఉదయాన్నే వలంటీర్లు తలుపుతట్టి అవ్వాతాతలకు పింఛన్ అందిస్తున్నారని చెప్పారు. దేశంలోని మిగతా రాష్ట్రాలు కూడా వలంటీర్, సచివాలయ వ్యవస్థలను అమలు చేయడానికి ఆలోచన చేస్తున్నాయని తెలిపారు. ప్రతి సచివాలయం పరిధి లోనూ రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను గ్రామాల్లోనే అందిస్తున్నామని, గతంలో రైతులు మండల కేంద్రాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని గుర్తు చేశారు. వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు వైద్యసేవలను చేరువ చేశామని వివరించారు. పాఠశాలలు, ఆస్పత్రుల్లో సౌకర్యాలను మెరుగుపరిచామని తెలిపారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలునాయుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభుజీరాజు, ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, స్థానిక సర్పంచ్ మునకాల పైడిపునాయుడు, మాజీ ఎంపీటీసీ బాలి మన్మధరావు, ఎంపీటీసీ సభ్యులు సుంకరి కృష్ణవేణి, బిల్లలవలస సర్పంచ్ నెట్టి ఏసు రత్నం, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు బొద్దల చిన్నం నాయుడు, మీసాల తులసీరాం, రాచకిండాం పీఏసీఎస్ చైర్మన్ గొల్లు సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

- న్యాయమూర్తులు వాణి, కనకలక్ష్మి



శృంగవరపుకోట: ఎస్.కోట డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎస్.వాణి




బొండపల్లి: అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి కనక లక్ష్మి

శృంగవరపుకోట/బొండపల్లి: కళాశాలల్లో ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్.కోట మండల న్యాయసేవా సాధికార సంస్థ చైర్‌పర్సన్, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సబ్బవరపు వాణి, గజపతినగరం ఫస్ట్‌క్లాస్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి కె.కనకలక్ష్మి హెచ్చరించారు. ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ, బొండపల్లి మండలంలోని బోడసింగిపేటలోని సాయిసిద్ధార్థ డిగ్రీ కళాశాలల్లో శనివారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ర్యాగింగ్ వికృత చేష్ట అని అన్నారు. ర్యాగింగ్‌కు ఎవ్వరు పాల్పడినా వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీకి, లేదా పోలీస్ స్టేషన్‌లో, మండల న్యాయసేవాసాధికార సంస్థ, తహసీల్దార్ ఇలా ఎవ్వరికి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. ర్యాగింగ్‌కు పాల్పడే వారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు ఉన్నాయన్నారు. ఎస్.కోట ఎస్ఐ లోవరాజు, ఎస్.కోట బార్ అసోసియేషన్ కార్యదర్శి డబ్ల్యూ.ఎస్.శర్మ సీనియర్ న్యాయవాదులు వి.ఈశ్వర రావు, ఎం.అనూరాధ, బి.త్రిమూర్తులు, ఆర్.సత్యనారాయణ, జి.చిట్టిబాబు, బి.వెంకటరావు, ఎం.దొరబాబు, కె.శ్రీనివాసరావు, జియో సేవా సంస్థ వ్యవస్థాపకులు బి.రామకృష్ణ, యాంటీ ర్యాగింగ్ కమిటీ అధ్యక్షులు సి.హెచ్.శ్రీనివాసరావు, జి.స్వామినాయుడు, గజపతినగరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బిత్రా సూర్యారావు, బొండపల్లి ఎస్ఐ ఎస్.రవి, న్యాయవాదులు చప్పా తిరుపతిరావు, పి.ఆదినారాయణ, ఎల్.రాంబాబు , కె.సాయిశేఖర్, ప్రసాద్, వాసు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో గాయత్రీ హోమం



చీపురుపల్లి: గాయత్రీ హోమం నిర్వహిస్తున్న అర్చకులు



జామి: భీమసింగిలో పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి

చీపురుపల్లి: స్థానిక శ్రీ వేంకటేశ్వరనగర్‌లో ఉన్న లక్ష్మీ,గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివా రం గాయత్రీ హోమం ఘనంగా నిర్వహించారు. హిందూ ధర్మ రక్ష సమితి, చీపురుపల్లి అర్చక పురోహిత సంఘం సంయుక్తంగా ఈ హోమం చేశారు.ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించిన హోమం, పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పుష్పాలంకరణ

జామి: మండలంలోని భీమసింగి సుగర్‌ఫ్యాక్టరీ వద్ద వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని శనివారం వివిధ పుష్పాలతో అలంకరించారు. అనంతరం ఆలయ అర్చకులు వరప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

తల్లిపాలు అమృతం



గజపతినగరం: జిన్నాంలో సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న నాయకులు



గంట్యాడ: పెదవేమలిలో మాట్లాడుతున్న ఎంపీటీసీ భవాని

గంట్యాడ: తల్లిపాలు బిడ్డకు అమృతమని, పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పెదవేమలి ఎంపీటీసీ పాటుపు రెడ్డి భవాని అన్నారు. పెదవేమలి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలేబిడ్డకు మంచి పౌష్టికాహారమని, 6 నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే తాగించాలన్నారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీలక్ష్మి, కార్యదర్శి లెంకత వుడు, మహిళా పోలీస్ నీలిమ, ఎంఎల్‌హెచ్‌పీ అనూష, ఏఎన్ఎం పార్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పి.లక్ష్మి, పి.జయలక్ష్మి, దేవి, దేవుడమ్మ పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

గజపతినగరం: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని, డబ్బా పాలు పట్టి పిల్లల ఆరోగ్యం పాడు చేయవద్దని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఎంఈఓ యజ్జిరౌతు రామునాయుడు అన్నారు. ఎస్.లింగాలవలస సెక్టార్ పరిధి జిన్నాం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలతో పాటు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు బంకపల్లి సూరప్పడు, అంగన్‌వాడీ కార్యకర్తలు సుభాషిణి, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.